


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

శుక్రవారం 13 జూన్ 2025 పేజీలు 07



# ఆదిలాబాద్ జిల్లాలో విషాదం

## పిడుగుపాటుకు 8 మంది మృతి

2లో

# రెవెన్యూ సదస్సులను

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2లో



### వర్షాకాలం వరద నష్ట నివారణపై కలెక్టర్లకు

## మంత్రి పొంగులేటి సూచనలు

**నిర్మల్ జూన్ 12, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల కారణంగా జరిగే నష్టాన్ని నివారించేందుకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర





రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.గురువారం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో కృష్ణ, గోదావరి నదుల పరివాహక జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. (మిగితా.. 2లో )

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు




## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెటిపేట్,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని. దీని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల గనియర్ కళాశాల భవనాలను డి.సి.పి. ఎ. భాస్కర్, మంచిర్యాల నియోజవనసభ్యులు కొక్కిరాల ప్రేమసాగర్రావు, జి. చైర్మన్ కొట్నాక తిరుపతి, జిల్లా విద్యాధి జారి యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారు. వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరంలో భాగంగా అన్ని పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నాయని, ఈ నేపథ్యంలో జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి.,సి.ఎస్. ఆర్. ఎస్.డి.ఎఫ్. నిధులతో నిర్మించిన ప్రభుత్వ అన్నత పాఠశాల- జూనియర్ కళాశాల భవనాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ( మిగితా...2లో )

### భూసమస్యల పరిష్కారం కోసం

# భూభారతి చట్టం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



భూసమస్యల పరిష్కారం రం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును తహకిల్దార్ దిలీప్ కుమార్తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నెహ్రూనగర్, గాంధీనగర్ లలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పరిసరాలు, తరగతి గదులు పరిశీలించారు. ( మిగితా...2లో )

## జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లాలో



విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బడిబాట కార్యక్రమానికి హాజరై ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 19వతేదీ వరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

సూర్య
శుక్రవారం 13 జూన్ 2025

### ఆదిలాబాద్ జిల్లాలో

# విషాదం

### - పొలం పనులు చేస్తుండగా పిడుగు పాటుకు 8 మంది మృతి

**ఆదిలాబాద్ ప్రతినిధి సూర్య మేజర్ న్యూస్:**
ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో విషాదం చోటుచేసుకుంది. గురువారం ఉదయం నుంచి ఆకాశం మబ్బులు అమ్ముకొని ఉండగా మధ్యాహ్నం సమయంలో ఉరుములతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలో బేలా మండలంలోని సోన్ కాస్ గ్రామానికి చెందిన కోవా సునీత పొలం పనులు చేస్తుండగా పిడుగు పడి ఒక్కసారిగా భారీ శబ్దం వచ్చింది. ఈ శబ్దంతో ఉలిక్కిపడిన సునీత అక్కడికక్కడే మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అదేవిధంగా ఇదే మండలంలోని సాంగిడి గ్రామానికి చెందిన గేడం నందిని కుటుంబ సభ్యులతో కలిసి తన పొలంలో పత్తి విత్తనాలు పెడుతుండగా పిడుగు పడి పొలంలోనే మృతి చెందింది. దీంతో బేల మండలంలోని రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వేరువేరుగా జరిగిన ఈ సంఘటనతో ఆయా ప్రాంతాలకు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కాగా ఒకేరోజు ఒకే మండలంలో ఇద్దరు మహిళలు పొలం పనులు చేస్తూ పిడుగు పడి మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకునేల చూస్తామని ఆదిలాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి అన్నారు. అనంతరం మృతుల కుటుంబాలను కలిసి ఆయన పరామర్శించారు. కాగా పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.ఇది ఇలా ఉంటే గాది గూడ మండలంలోని పిప్రి గ్రామంలో నలుగురు పొలం పనులు చేస్తుండగా పిడుగు పడటంతో మరో నలుగురు మృతి చెందారు.ఇందులో సిడాం రాంబాయి, పెందూర్ మనోహర్,పెందూర్ సంజన,బింబాయి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. గాదిగూడ మండలంలో పిడుగుపాటుతో మృతి చెందిన వారిలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. కాగ ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.అయితే వీరు సైతం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు చెబుతున్నారు.

### జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**
గురువారం పాఠశాలలు పున: ప్రారంభం అవుతున్న వేళ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బడి వయసు గల ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలలో ఉండాలని, ప్రభుత్వ బడులను అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి విద్యార్థిని పాఠశాలలలో చేర్పించాలని, బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన వారికి అడ్మిషన్ ఫారం అందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన అందించాలని, వార్షిక పరీక్షలను ఉత్తమ ఫలితాలు సాధించిన కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మండల విద్యాశాఖ అధికారి సుభాష్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థు, మాజీ ఎం పి పి అరిగెల మల్లికార్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులు సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం అమలులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ రకాల సమస్యలపై వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా వేరు చేయాలని, దరఖాస్తుదారుడికి రసీదు అందించాలని, దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించవలసిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి తమ పరిధిలో లేని దరఖాస్తులను పై స్థాయికి పంపించాలని తెలిపారు. రైతులు భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు సమర్పించాలని, భూభారతి చట్టంలోని అంశాలపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని, సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సిడాం పోచయ్య, గిర్దావర్ సాయి, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎం.పి.పి. అరిగెల మల్లికార్జున్, రైతులు పాల్గొన్నారు.

### భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటిపేజీ తరువాయి**
విద్యార్థులకు చదవడం, వ్రాయడం, మాట్లాడటం నేర్పించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని,పిల్లల శారీరక, మానసిక, ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోపం ఉన్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని,విద్యార్థుల సంఖ్యను



పెంపొందించాలని తెలిపారు.పిల్లలకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏక రూప దుస్తుల పంపిణీపై వివరాలు తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని మార్చురీ గది, నిర్మాణ పనులు సందర్శించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్,వంటశాల, గదులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,సకాలంలో మెనూ ప్రకారం పోషక ఆహారం అందించాలని, పరిశుభ్రత పాటించేలా విద్యార్థినులకు అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మైనార్టీ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల గదులు, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**
ప్రభుత్వంచే నియమించబడిన అనుభవజ్ఞులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు / అధ్యాపకులతో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి మంచి భవిష్యత్ అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదాలు సహజమని, చెడు జరిగినప్పుడు మాత్రమే ప్రచారం చేయడం కాకుండా మంచి విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని, విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించాలని అన్నారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేది. భవిష్యత్తు ఉపయోగపడేది విద్య మాత్రమేనని, ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం 2047 లైసెంగ్ లక్ష్యంగా పని చేస్తుందని, ప్రస్తుత అంగన్వాడీ పిల్లలు 2017 నాటికి ప్పరు. ఎదుగుతారని, వారి అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా జూనియర్ కళాశాలలో సిసి చెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యను పెంపొందించి వార్షిక పరీక్షలలో ఉన్నతమైన ఫలితాల సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళాశాల ప్రారంభానికి ముందే పాఠ్య



పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పాఠశాలలు ప్రారంభమైనందున తొలి రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు.. డి.సి.పి. మాట్లాడుతూ లక్సెట్టిపేటలో నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల భవనాలు రాబోయే తరాలకు శాశ్వత చిరునామాగా నిలిచిపోతాయని, ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులతో సమానంగా గురువులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే ఏకైక వృత్తి ఆ పాధ్యాయ వృత్తి అని అన్నారు. విద్యార్థులు తమ ఇండ్లలో కంటే ఎక్కువ కాలం పాఠశాలలో గడుపుతారని, విద్యార్థుల జీవితాలపై ఉ పాధ్యాయుల ప్రభావం అధికంగా ఉంటుందని, వారిని సద్మార్గంలో తీర్చిదిద్ది దేశానికి మంచి పౌరులుగా అందించాలని తెలిపారు,

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఇంత త్వరగా పూర్తి కాకడంలో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించిందని, 10 నెలల కాలంలో భవన నిర్మాణం పూర్తి చేసే ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు అనేది పునాది వంటిదని, ప్రభుత్వ పాఠశాలలు దేవాలయాల వంటివని, ఇక్కడ చదివే విద్యార్థులకు గుణాత్మక విద్యతో పాటు విలువలు బోధించబడతాయని, సమాజ సేవ బలపడుతుందని అన్నారు. ప్రపంచంలోనే యువత అధిక మొత్తంలో ఉన్న దేశం మనదేనని, సరిగ్గా వినియోగించుకుంటే ప్రపంచంలోనే అత్యున్నత శక్తిగా ఎదుగుతామని అన్నారు. అతి తక్కువ కాలంలో పనులు నేపట్టి పూర్తి చేసిన మహా ప్రస్థానం, డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ స్థాపనతో పాటు ఈ భవన నిర్మాణం నిలిచిపోతుందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, భావి తరాలకు మంచి భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ఆలోచించి తాను చదివిన పాఠశాల, కళాశాల నూతన భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. సబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళితే ఏదైనా సాధ్యమేనని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. జిల్లాలో 293 పాఠశాలలలో అభివృద్ధి పనులు నేపట్టడం జరిగిందని, గత సంవత్సరం 4 వేల 800 మంది విద్యార్థులు అదనంగా విద్య అభ్యసించారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కొరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థను పరిష్టపరిచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని, విద్యా రంగంలో జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు.అనంతరం ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వర్షాకాలం వరద నష్ట

## నివారణపై కలెక్టర్లకు

### మంత్రి పొంగులేటి సూచనలు

**మొదటి పేజీ తరువాయి...**
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈసారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని, అందుకే అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో వరదలతో నష్టం జరిగిన ప్రాంతాల్లో ముందే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల తలెత్తే ఏమైనా సమస్యలు, నివేదికలను తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలన్నారు.సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గతంలో సంభవించిన వరదలపై అధ్యయనం చేసి ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించామని, ఎలాంటి అపాయాలు లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జూన్12, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కార్మిక శాఖ సహాయ కమీషనర్ వెంకటరమణతో కలిసి బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్




మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. బాలల హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలకార్మిక వ్యవస్థ పిల్లల విద్యాభ్యాసం, అభివృద్ధికి ఆటంకమని, శారీరక, మానసిక, సామాజికంగా హాని కలిగిస్తుందని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించాలని, బాలల హక్కులను కాపాడుతూ ప్రభుత్వాలు చేపట్టే కార్యక్రమాలలో కలిసి రావాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదు అని, 18 సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్కడైనా బాల కార్మికులు పని చేస్తున్నట్లు కనిపిస్తే ఉచిత నెంబర్ 1098 లో సమాచారం అందించాలని, అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు
### - రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**బేల, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం బేల మండలం దహేగాం గ్రామంలో పర్యటించి బడిబాట కార్యక్రమాలు,భూ భారతి రెవెన్యు సదస్సులను పరిశీలించారు.దహేగావ్



గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్, కిచెన్ షెడ్, అంగన్వాడి కేంద్రం, భూ భారతి రెవెన్యు సదస్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కోట్ల రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, మెరుగైన విద్య అందిస్తుందని అన్నారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆన్నారు. తరగతి గదుల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు గురించి చుట్టుపక్కల ఉన్న వారికి తెలియజేసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చూడాలని పేరెంట్స్ కు సూచించారు. బడిబాట కార్యక్రమంలో నూతన అడ్మిషన్లు బాగా పెరగాలన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి ఈ నెల10 నుండి అంగన్వాడి కేంద్రాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపడుతున్నామని,అదేవిధంగా అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ బడిబాట నడుస్తుందని రెండు పాఠశాలలో కొన్ని లోపాలను గుర్తించడం జరిగిందనీ, గ్రామస్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ ప్రత్యేక దృష్టి సారించాలని, పిల్లలు స్కూల్ కి వచ్చేలా చూడాలని ఆన్నారు. అంగన్వాడి సెంటర్ నుండి ఆరు సంవత్సరాలు దాటిన వారిని తప్పకుండా యుపిఎస్ స్కూల్లో చేర్పించేందుకు అంగన్వాడీ టీచర్, హెచ్ఎం , పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకోవాలని ఆన్నారు ఎక్కడైనా అశ్రద్ధ వహిస్తే వారిపై ప్రభుత్వపరంగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు.గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సెంటర్ కు తప్పకుండా రావాలి వారికి రోజు వారీగా పూర్తి ఆహారంలో గుడ్లు , పప్పులు , అన్నం తో పాటు పౌష్టికాహారం అందజేయాలని అన్నారు. కిచెన్ షెడ్, వంట గది, స్టోర్ రూం పరిశీలించి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించాలని, పాడైపోయిన సరుకులు ఏమైన ఉంటే తీసివేయాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు శుభ్రంగా వచ్చేలా చూడాలని, అలాగే వారి గ్రోత్ ను ఎప్పటికప్పుడు చెక్ చేయాలని, పౌష్టికాహారం అందించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. అనంతరం భూ భారతి రెవెన్యు సదస్సులను పరిశీలించారు. ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, నోట్ బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్, తహశీల్దార్ రఘునాథ్ రావ్, ఎంపీడీవో మహేందర్ కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను
## సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల జూన్ 12,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ కాంగ్రెస్ టి. ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన ఆత్రం సుగుణక్కను కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఉట్నూర్ మండల కేంద్రంలోని సుగుణక్క నివాసంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు సుగుణక్కకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతనికి అందరం కలిసి కట్టుగా పని చేద్దామని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా పనిచేద్దామని సుగుణక్క పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మావల, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మల్యాల కరుణాకర్, మావల వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నలిమెల నవీన్ రెడ్డి, కుదురుపాక సురేష్, బొడ్డు నవీన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ మరియు యూనిఫామ్ అందజేత

**తలమడుగు జూన్ 12 సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ వెంకట్ రావు ఎంపీడీవో శేఖర్ సూచించారు. తలమడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మొదటి రోజే పాఠ్యపుస్తకాలను నోట్ బుక్స్ మరియు యూనిఫామ్ లను అందజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బడికి




తప్పనిసరిగా రావాలని ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థులు పుస్తకాలను మరియు బడి బట్టలను మంచి గుర్తించుకొని ప్రతిరోజు పాఠశాలకు వేసుకొని రావాలని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని ఉచితంగా లభిస్తాయని ప్రభుత్వ పాఠశాలలో చదవడానికి తల్లిదండ్రులు వారి పిల్లలను పంపాల్సిన అవసరం ఎంతగానో ఉందని దానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్ రావు, ఎంపీడీవో శేఖర్, చైర్మన్ సునంద, ఏపిఎం చంద్రశేఖర్, బీసీ సంఘం మండల అధ్యక్షులు రవికాంత్ యాదవ్, ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, రాజేందర్, మురలీధర్, రాకేష్, నగేష్, తదితరులు ఉన్నారు.

## క్షయరహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

**నస్పూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

క్షయరహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత అని, నస్పూర్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ ఎన్ వెంకటేష్ అన్నారు.క్షయ వ్యాధిని పూర్తిగా



నిర్మూలించాలని, టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా, గురువారం ఆర్కే 6 లోని ఎయిమ్స్ స్కూల్లో, క్షయ వ్యాధి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ వెంకటేష్ మాట్లాడుతూ, రెండు వారాలకు మించి దగ్గు ఉంటే, క్షయ వ్యాధిగా అనుమానించి తెమడ పరీక్ష చేయించుకోవాలని అన్నారు.

క్షయ వ్యాధిని 2030 వరకు పూర్తిగా నిర్మూలించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజారోగ్య సమస్యగా పరిణమించిందని, ప్రజలందరూ సహకరించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 రోజులు ఈ శిబిరాలు ఉంటాయని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల కోసం ఎక్సరే, స్ఫుటం, హెచ్ఐవి, హెపటైటిస్ బి పరీక్షలు చేశామని, అన్నారు. ఎక్స్ రే అవసరం ఉన్న వారిని 102 వాహనంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కి తరలించి, ఎక్సరే తీపించి మళ్ళీ తీసుకు వచ్చామని అన్నారు. ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా, ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారి డా. నీహారిక, హెల్త్ ఎడ్యూకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్ సిహెచ్ఓలు రమేష్,వెంకటేశ్వర్ క్షయ వ్యాధి జిల్లా కోఆర్డినేటర్ సురేందర్, ఎస్.టి.ఎస్ సాయరెడ్డి, మొబైల్ ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీలత, ఎం ఎల్ హెచ్ పి ప్రవల్లిక, హెపటైటిస్ కో-ఆర్డినేటర్ మధు, ఏఎన్ఎంలు దయామణి, స్వాతి, ఆర్ బీ ఎస్ కే సిబ్బంది,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**వాంకిడి జూన్ 12 ,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని బెండార గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ




ఆధ్వర్యంలో గురువారం మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం భూమి పూజ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతీ పేదవారికి ఇళ్లను మంజూరు చేస్తుందని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల వారికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కడెం,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

పర్యావరణ పరిరక్షణ, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కడెం తహసిల్దార్ ప్రభాకర్ అన్నారు. గురువారం పాఠశాలలు పున: ప్రారంభమైన సందర్భంగ కడెం మండలం ధర్మాజీపేట్ పాఠశాల ఆవరణలో తహసిల్దార్ మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రవళిక, ఆర్ఐ శారద, కార్యదర్శి రమాదేవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మా ఊరి చెరువు స్థలాన్ని కాపాడండి

### - ఎమ్మార్వో కి ధర్మాజీపేట గ్రామస్తుల వినతి పత్రం

**కడెం,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

ధర్మాజీపేట్ గ్రామ చెరువు భూములను కబ్జా నుండి విడిపించి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామ రైతులు తాసిల్దార్ ప్రభాకర్ కు



వినతి పత్రం అందజేశారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వారు తాసిల్దార్ కు సమస్య విన్నవించారు. గ్రామ చెరువును కొందరు కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నారని వెంటనే కబ్జా నుండి విడిపించి చెరువు కొలతలు తీసి తమకు న్యాయం చేయాలని తాసిల్దారును గ్రామస్తులు కోరేరు. దీనిపై తాసిల్దార్ సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్ లను సన్మానించిన మాదిగ హక్కుల దండోరా నాయకులు

**బెల్లంపల్లి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ విస్తరణలో ఎస్సి,ఎస్టీ మైనారిటీ సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మినిస్టర్స్ క్వార్టర్స్ లో , కార్మిక, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామి ని గురువారం రోజున హైదారాబాద్ సోమాజిగూడ లోని తన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాదిగ హక్కుల దండోరా జాతీయ,రాష్ట్ర నాయకులు దండు సురేందర్ మాదిగ, జాతీయ అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగ,రాష్ట్ర అధ్యక్షుడు చిలుక రాజనర్సు మాదిగ,రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బొర్ర శాంతి కుమార్, మాదిగ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పొత్తూరి రమేష్ మాదిగ,లీడ్ క్యాప్ రాష్ట్ర అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్, మందమర్రి పట్టణ కన్వీనర్ బచ్చలి భీమయ్య,మాదిగ హక్కుల దండోరా సీనియర్ నాయకులు రత్నం సంపత్, మంతెన సుమన్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ వేణుగోపాల్ అన్నారు. గురువారం మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల పైలట్ గ్రామమైన కొఠారి ని ఎంపీడీవో అంజత్ పాషాతో కలిసి




సందర్శించారు. పైలట్ ప్రాజెక్టులో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కొఠారి గ్రామంలో బేస్మెంట్ లెవెల్, ప్రారంభ దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా తీసుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వహించకుండా పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఈ రత్న బాపు, మండల ప్రత్యేకాధికారి వెంకట్, పంచాయతీ కార్యదర్శులు సతీష్ రావు, వెంకటేష్, స్వప్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమం కోసం జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ప్రధానమంత్రి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ కార్యక్రమంపై గిరిజన సంక్షేమ, విద్యుత్, వ్యవసాయ, వైద్య, విద్య, గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, సంక్షేమ, పౌరసరఫరాల, పంచాయితీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో 102 గిరిజన గ్రామాలలో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 102 గిరిజన గ్రామాలలో సమావేశాలు నిర్వహించి అవసరమైన వారి నుండి దరఖాస్తులు



స్వీకరించి రోజువారీగా వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఆధార్ కార్డు లేని వారిని గుర్తించాలని, బ్యాంకు ఖాతాలు లేని వారిని గుర్తించి ఖాతాలు తెరిపించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి గిరిజనులకు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించాలని, స్వయం సహాయక సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి వెంటనే సభ్యులుగా చేర్పించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని గ్రామాలు, ఇండ్లను గుర్తించి అర్హులైన వారికి వెంటనే కనెక్షన్లు ఇవ్వాలని, అంగన్వాడి కేంద్రాల భవనాల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద కుల వృత్తుల వారిని గుర్తించి వారి నుండి దరఖాస్తుల స్వీకరించాలని, రేషన్ కార్డులు లేని వారు, కార్డులలో సభ్యుల చేర్పుల కొరకు మీ - సేవ కేంద్రాలకు వెళ్లాలని గిరిజనులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద క్రొత్తవారికి జాబ్ కార్డులు అందించాలని, కేంద్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రధానమంత్రి జూగా పథకం చేపట్టిందని తెలిపారు. గ్రామాలలో నిర్వహించే సమావేశాలకు పంచాయతీ కార్యదర్శులతో పాటు సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. ప్రధానమంత్రి జన జాతీయ ఉత్కర్ష గ్రామ అభియాన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం ఫలాలు అందే విధంగా అధికారులకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహన అధికారి లక్ష్మీనారాయణ, విద్యుత్ ఎస్. ఈ. శేష రావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్, జిల్లా పశుసంవర్ధక అధికారి సురేష్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, మిషన్ భగీరథ ఈ ఈ సిద్దిక్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వరి రైతులకు 50 శాతం సబ్సిడీపై

## జీలుగ, జనుము విత్తనాలు సిద్ధం

**బెల్లంపల్లి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లాలో వరి పండిస్తున్న రైతులకు 50 శాతం సబ్సిడీతో 1150 క్వింటాళ్ల జీలుగ, 3893 క్వింటాళ్ల జనుము విత్తనాలు సబ్సిడీతో జీలుగ, జనుము విత్తనాలు అన్ని మండలాల్లో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా వైఎస్ఆర్ అధికారి జి. కల్పన తెలిపారు. గురువారం బెల్లంపల్లి పట్టణంలోని మండల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో




మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన రైతులకు జీలుగ, జనుము విత్తనాలు ఆమె పంపిణీ చేశారు. రైతులు ఒక్కొక్క 30 కేజీల బస్త 50 శాతం సబ్సిడీ ధర రూ,,2138 సహకార సంఘం కార్యాలయంలో చెల్లించి వాటిని తీసుకుపోవాలని కోరారు. బెల్లంపల్లి మండలానికి 333 క్వింటాళ్ల విత్తనాలు వచ్చాయన్నారు. ఒక బస్తా 2 నుంచి 3 ఎకరాలు వేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చింతం స్వామి మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ ఏఈవో లు శ్రీనివాస్, తిరుపతి, పాక్స్ సీఈవో వెంకట స్వామి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ షాపుల కేటాయింపు - బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్

**బెల్లంపల్లి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ షాపుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించినట్లు బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు. ఈనెల 22న సూర్య న్యూస్ పేపర్, ఆంధ్రప్రభ పత్రికతో పాటు మరో పత్రికలలో వచ్చిన కథనాలు నిజం కాదని గురువారం ఇచ్చిన రిజాండర్లో పేర్కొన్నారు. 2017 సంవత్సరంలో మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ వివిధ కారణాలవల్ల ఏడు సంవత్సరాల ఆలస్యంగా 2024 సంవత్సరంలో మార్కెట్ ను ప్రారంభించడం జరిగిందని, ఆ సమయంలో 25 మంది లబ్ధిదారులను గుర్తించి వారి పేర్లను నోటీసు బోర్డులో ఉంచడం జరిగిందని తెలిపారు. అందులో 23 మంది మాత్రమే డిపాజిట్ కట్టి షాపులు పొందారని, మిగతా ఇద్దరూ డిపాజిట్ చెల్లించలేదని తెలిపారు. మార్కెట్లో 30 షాపులు నిర్మించడం జరిగిందని, చాలాసార్లు అవకాశం కల్పించినప్పటికీ ఎవరు ముందుకు రాకపోవడంతో పేపర్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించి పారదర్శకంగా మిగతా ఏడు షాపులను కేటాయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

### అడుక్కుంటే రావు.. పోరాడి హక్కులను

## సంపాదించుకోవాలి

### .. టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ లు

### ... మంచిర్యాల జిల్లాలో విజయవంతంగా సభ్యత నమోదు కార్యక్రమాలు

**మంచిర్యాల, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

హక్కులు అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక కమిటీ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి మధు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో టిడబ్ల్యు జెఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు జెఎఫ్ కో కన్వీనర్లు కామెర వెంకటస్వామి,గడ్డం సత్యా గౌడ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టుల స్వచ్ఛందంగా సంఘంచేరి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘం మాత్రమేనని అన్నారు. జర్నలిస్టుల



కనీస సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వం కొలువు తీరి దాదాపుగా రెండేళ్లుగడిచినా జర్నలిస్టు సమస్యలపై దృష్టి పెట్టలేదని అన్నారు. అక్రిడిటేషన్ కార్డులకు ఇంకా స్టిక్కర్లు వేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, పేరుకు హెల్త్ కార్డులు ఇచ్చారని, అవి పనిచేయడం లేదని చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై సంఘం అవిశ్రాంత ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని అభిప్రాయపడ్డారు. అలాగే చిన్న పత్రికల పరిస్థితి మరీ దారుణంగా ఉందని అన్నారు. సంఘ సభ్యులందరూ కూడా ఐక్యమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ, సమస్యల పై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని వారు పేర్కొన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున సభ్యత్వాన్ని నమోదు చేసుకొని జిల్లా మహాసభలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుజెఎఫ్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ ఆఫీస్,శానకొండ శ్రీనాథ్,జాగిరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

# ఘనంగా ముగిసిన వికసిత కృషి సంకల్ప అభియాన్ ఉత్సవాలు

## - సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు

**కాగజ్నగర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

రైతులు - శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో భారతదేశ వ్యవసాయం కొత్తపుంతలు తొక్కాలి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, వ్యవసాయ శాఖ, కాగజ్ నగర్, ధనుకా అగ్రిటెక్ ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత



కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమ ముగింపు ఉత్సవాన్ని కాగజ్ నగర్ మండలంలోని వంజీరి గ్రామ రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ, రైతులు - శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో వ్యవసాయ సాగుశైలిలో మార్పు తేవాలని తద్వారా పటిష్టమైన, సమగ్రత కలిగిన వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. అంతేగాక ఆధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు చేరవేయుట, వాతావరణ ఆధారిత పంటల నిర్వహణ, దిగుబడుల పెరుగుదల, ఆదాయ భద్రతపై అవగాహన కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయమని భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు. తదనంతరం రైతుసోదరులు విచక్షణా రహితంగా రసాయనిక ఎరువులు, వ్ర ం గ ం వ ం ద ం ల ం వాడకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ పంటమార్పిడి పద్ధతులను పాటించాలని సూచించారు. తదనంతరం కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కోట శివకృష్ణ మాట్లాడుతూ, అభ్యున్నతికి, వ్యవసాయంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను రైతులకు చేరవేసే ఉద్దేశ్యంతో పాటుగా, తక్కువ యూరియా వాడటం - సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం - నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడటం, రశీదులను భద్రపరచడం - కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందటం, సాగు నీటిని ఆదా చేయండి - భావితరాలకు అందించడం, పంట మార్పిడి పాటించడం - సుస్థిర ఆదాయాన్ని పొందటం, చెట్లను పెంచడం - పర్యావరణాన్ని కాపాడటం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తదనంతరం కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి శాస్త్రవేత్త నాగరాజు మాట్లాడుతూ, వానాకాలం సాగుచేయబోయే ప్రధాన పంటలను ఆశించే చీడపీడలు మరియు వాటి యాజమాన్యం పైన అవగాహన కల్పించారు. తదనంతరం కాగజ్నగర్ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ, రైతు సోదరులు విత్తన, ఎరువులు మరియు రసాయనిక క్రిమిసంహారకాల కొనుగోలులో పాటించవలసిన మెలకువలపైన అవగాహన కల్పించారు. అనంతరం ధనుకా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ శాస్త్రవేత్త శంకర్ మాట్లాడుతూ, రైతుసోదరులు రసాయనిక క్రిమిసంహారకాలను వాడే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపైన మరియు వారి కంపెనీ ఉత్పత్తులపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు శైలేష్, శ్రీమతి. సృజన, ధనుకా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏరియా మేనేజర్ నగేష్, సేల్స్, మార్కెటింగ్ మేనేజర్లు మరియు మండలంలోని వివిధ గ్రామాల నుండి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు.




# దహన సంస్కారాలకు కట్టేలు ఏర్పాటు

## - కోనేరు కోనప్ప

**కౌటాల 12 జూన్ సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కౌటల, తలోడి గ్రామంలో ఎవరైనా మరణించినట్లు అయితే దహన సంస్కారాలకు కట్టెల కొరత తీవ్ర ఇబ్బంది అవుతుంది. కొన్ని సందర్భాల్లో కట్టెల కొరకు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి ఈ విషయం స్థానిక నాయకులు గౌరవ మాజీ సిర్పూర్ శాసన సభ్యులు కోనేరు కోనప్ప దృష్టికి తీసుకవేళ్లడంతో వారు వెంటనే స్పందించి కావలసిన కట్టెలు ఏర్పాటు చేసి వారి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కోనేరు కోనప్ప కి ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు తలోడి గ్రామానికి చెందిన ఒకరు చనిపోతే వారి దహన సంస్కారాలకు ఉచితంగా కట్టెలు స్వయంగా కోనేరు కోనప్ప రమాదేవి దంపతులు కట్టెలకు పూజలు నిర్వహించి మృతుల కుటుంబ సభ్యులకు అందజేసారు. కౌటల తలోడి గ్రామంలో ఎవరు కూడా మరణించినట్లు అయితే వారికి దహన సంస్కారాలకు ఎల్లప్పుడూ కట్టెలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా కోనేరు కోనప్ప తెలిపారు.




## మూతపడ్డ పాఠశాలను పునః ప్రారంభించిన

# - ఎంఈఓ వాసాల ప్రభాకర్

**కాగజ్నగర్ ,జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

గత రెండు సంవత్సరాల నుండి మూతపడి ఉన్న కొమురం భీం జిల్లా కాగజ్నగర్ మండలం వల్లకొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను నేడు గురువారం నాడు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చిలుకూరు సత్యనారాయణ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ మండల విద్యాశాఖ అధికారి వాసాల ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామంలో పాఠశాల పునఃప్రారంభించడం గ్రామస్తులకు చాలా ఉపయోగకరంగా



ఉంటుందని, చిన్నపిల్లలు దూర ప్రాంతానికి వెళ్లకుండా సొంత ఊర్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి మార్గం ఏర్పడుతుందని తద్వారా కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం మంచి పౌష్టికాహారాన్ని, పాఠ్యపుస్తకాలను ,నోట్ పుస్తకాలను అందిస్తుందని విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, సమరూప దుస్తులను, అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏటుకూరు శ్రీనివాసరావు, సృజన, అనందిత, జ్ఞానేశ్వర్, సి ఆర్ పి ఉమేష్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కెసిఆర్ హయాంలోని

# ప్రభుత్వ పాఠశాలలకు వైభవం తెచ్చారు

**నేరడిగొండ జూన్ 12సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నిర్వహించిన బడిబాట కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న నాకు



తెలుపాలని విద్యార్థులకు సమస్యలు పరిష్కరిస్తానని విద్యార్థులతో హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల అంటే భయం ఉండేదని ఇప్పుడు ఆ భయ పడే రోజులు లేవని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక కార్పొరేట్ స్కూల్లోకి దీటుగా తీర్చిదిద్దారని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ పీఏస్సీ చైర్మన్ నానక్ సింగ్, శివారెడ్డి, విడిచి చైర్మన్ రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,ప్రతాప్,పాండు, టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఇద్దరిని పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ జోన్ 12. సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని బోరిగామ గ్రామానికి చెందిన బిక్కు నాయక్ ప్రమాదంలో గాయపడిన విషయాన్ని తెలుసుకొని నిర్మల్ స్వప్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, అలాగే బోథ్ మండలానికి చెందిన కూరగాయల వ్యాపారి లో బీపీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరిని ఎమ్మెల్యే పరామర్శించారు ఇద్దరి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వి డి సి చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పవన్, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



# కళాశాల అధ్యాపకులతో స్పెషల్ ఆఫీసర్ భీమ్ సింగ్ సమావేశం

**నేరడిగొండ జూన్ 12సూర్య మేజర్ న్యూస్:**

నేరడిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులతో స్పెషల్ ఆఫీసర్ ఎల్ భీమ్ సింగ్ గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అడ్మిషన్లు 30 శాతం ఎక్కువగా ఉండాలని అధ్యాపకులకు స్పెషల్



ఆఫీసర్ సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యను విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే 90 రోజుల ప్రణాళికను అధ్యాపకులు తయారు చేసుకుని విద్యను బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఈ ఓ గణేష్ కుమార్,ప్రిన్సిపల్ తరాన్నం బేగం, అధ్యాపకులు సుభాష్,, ప్రవీణ్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వర్షాకాలం ముందు నాళాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ పట్టణంలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటనలో వర్షాకాలం ముందు నాళాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిర్మల్ పట్టణంలోని జౌలీ నాళ, చైన్ గేట్ నాళ, దివ్యనగర్ పార్క్, రాంజీ గోండు విగ్రహ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహానికి అంతరాయం కలగకుండా నాళాల్లో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించాలని సూచించారు. ప్రజలు నాళాల్లో చెత్త వేయకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి వర్షాకాలానికి ముందు నాళాల శుభ్రతను క్రమం తప్పకుండా నిర్వహిస్తే,





వరదల సమస్య తలెత్తదని చెప్పారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, పార్కులకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు హరి భువన్, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నివారణపై

# డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కాగజ్నగర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ నందు మత్తు పదార్థాల నిరోధక విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలు తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలు వాటి నివారణ గురించి వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి మాట్లాడుతూ మత్తు పదార్థాలను తీసుకోవడం వలన కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్యం పైన వాటి ప్రభావం గురించి వివరించారు, యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా తామే స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల నిరోధక విభాగం కోఆర్డినేటర్ శారద మాట్లాడుతూ మత్తు పదార్థాల్లో ఉండే రకాలు, అవి నాడీ వ్యవస్థ పై చూపే ప్రభావాలు వాటి వలన మానవుడు విచక్షణ కోల్పోయి క్రూర ప్రవర్తన కలిగి ఉంటారని పేర్కొన్నారు. కావున విద్యార్థులు ఎవరు వాటికి బానిస అవకుండా దూరంగా ఉండాలని ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్ రెడ్డి, వెంకటేశం, కృష్ణవేణి పాల్గొన్నారు.



## ఘనంగా పాఠశాలల పునఃప్రారంభ దినోత్సవ వేడుకలు

**నిర్మల్ ప్రతినిధి, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలి – స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యనందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం




పాఠశాల పునఃప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్కూల్ యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రయివేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యతో పాటు, మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. విద్యార్థులు అభ్యాసంలో ఉత్తమంగా రాణించాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు. ప్రతీ తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలనే చేర్పించాలని కోరారు. విద్యా ప్రమాణాల పెంపు కోసం జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని వివరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి అదనపు కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యాధికారి పి. రామరావు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సమితి సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

## పోల్ టాక్స్ కేబుల్ వ్యాపారులకు పెంచవద్దు

**జైపూర్ జూన్ 12 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా పోల్ టాక్స్ భారం కేబుల్ వ్యాపారులకు వడ్డించవద్దని మంచిర్యాల జిల్లా కేంద్రం పరిధిలోని కేబుల్ ఆపరేటర్లు వేడుకున్నారు.గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రం పరిధిలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల కేబుల్ ఆపరేటర్లు పోల్ టాక్స్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నిరసన




చేపట్టారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలతో పాటు జిల్లా కేంద్రంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో పోల్ టాక్స్ పెంచవద్దని మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు నానా వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని, కాలానికి అనుగుణంగా అంచలంచలుగా నవీకరణ చేస్తూ, కేబుల్ వ్యాపారాన్ని అభివృద్ధి చేసి, వ్యాపారం చివరదశకు చేరుకున్నదని వివరించారు. ఇంటర్నెట్ ద్వారా మార్పు చెంది దాని విప్లవాత్మక చర్యతో ఇప్పటికే కేబుల్ వ్యాపారం సగానికి పైగా సన్నగిల్లినదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతమున్న పరిస్థితులను గమనించి, పాలకులు ,అధికారులు కేబుల్ వ్యాపారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గూడా రాంరెడ్డి, కేబుల్ సంఘం ఇతర ముఖ్య నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాచురల్ గ్యాస్ ఇందనంతో తక్కువ కాలుష్యం

**జైపూర్ జూన్ 12 సూర్య మేజర్ న్యూస్:**

సహజ వాయువును ఉపయోగించడం ద్వారా బొగ్గు, చమురుతో పోల్చితే తక్కువ కాలుష్యం విడుదలవుతుందని మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్ అధికారులు పేర్కొన్నారు.జిఎం (ఓ సి పి ఎస్) డివిఎస్ఎన్ రాజు నేతృత్వంలో ఎం ఎన్ జి ఎల్ అధికారులు జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపిలో గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో ప్లాంట్‌లో యాజమాన్యం లిక్విడ్ న్యాచురల్ గ్యాస్ లేదా న్యాచురల్ గ్యాస్ ఉపయోగించడానికి కావలసిన సదుపాయాల గురించి చర్చించారు. అలాగే ఈ న్యాచురల్ గ్యాస్ ను ఇంధనం గా వాడటం వలన కర్బన ఉద్గారాలను గణనీయంగా తగ్గించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి కే. శ్రీనివాసులు,జె ఎన్ సింగ్, చీఫ్ ఆఫ్ (ఓ అండ్ ఎం) కే శివప్రసాద్, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్ , ఏజీఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మర్యాద ఇచ్చి పుచ్చుకోవాలి

### – మాజీ మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

**లక్షెట్టిపేట, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

మర్యాద అనేది ఇచ్చి పుచ్చుకోవాలని ఇలా



అమర్యాదగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఉత్కూర్ చౌరస్తా, పాత బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ ఫ్లెక్సీలను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తొలగించి వాటి స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ లను ఏర్పాటు చేశారన్నారు. మేం ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మీ ఫ్లెక్సీ లు తొలగించామా? అని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు ఈ ఫ్లెక్సీ లను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆగడాలను సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే మర్యాదగా ఉండదని ఆయన హెచ్చరించారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు నిరసన తెలిపి స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇస్తున్నట్లు వివరించారు. తమ ఫ్లెక్సీలను తొలగించి నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు మీడియా ద్వారా తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ శాతరాజు రాజన్న, మైనార్టీ నాయకులు షేక్ చాంద్, శంకర్రావు, గడికొప్పుల సతీష్, పెట్టం తిరుపతి, చుంచు తిరుపతి, గోల్కొండ సత్తయ్య, జిన్ని వెంకటేష్, షాబు, ముత్తే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహిత దిశగా ముందడుగు

### వినియోగంపై ఎంఎసీఎల్ అధ్యయనం సింగరేణిలో నేచురల్ గ్యాస్

**శ్రీరాంపూర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్, కార్పోరేట్ జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) ఓసిపిలు డివిఎస్ఎస్ఎన్



రాజు, సింగరేణి సంస్థలో న్యాచురల్ గ్యాస్ వినియోగంపై పరిశీలన కమిటీ డైరెక్టర్ మేజర్ శంకర్ కరాజాగీ శ్రీరాంపూర్ ఉపరితల గనిలో నాచురల్ గ్యాస్ వినియోగం పై సమీక్ష సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో డీజిల్, పెట్రోల్ వంటి పారంపర్య ఇంధనాల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి మిత్రమైన నేచురల్ గ్యాస్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చురుకుగా చర్యలు చేపడుతోందని తెలియజేశారు. పర్యావరణ హిత దిశగా సింగరేణి అన్ని ఏర్పాట్లు చేస్తుందని, నాచురల్ గ్యాస్ వాడడం వలన పర్యవరణాన్ని పరిరక్షించిన వారిమి అవుతామని, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఈ న్యాచురల్ గ్యాస్ వంట చేయడానికి, గృహ అవసరాలకు ఉపయోగపడుతుందని, ముఖ్యంగా భారీ యంత్రాలలో డీజిల్ బదులు నాచురల్ గ్యాస్ సంబంధిత పరికరాలను పెట్టి నేచురల్ గ్యాస్ ద్వారా వాహనాలు నడపడానికి సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ వారు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈరోజు మహారాష్ట్రకు చెందిన మహారాష్ట్ర నాచురల్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు శ్రీరాంపూర్ ఏరియాలో పర్యటించడం అభినందించదగిన విషయమని తెలియజేశారు. కార్పొరేట్ జనరల్ మేనేజర్ డివిఎస్ఎస్ఎన్ రాజు మాట్లాడుతూ నేచురల్ గ్యాస్ వాడకం సాధ్యసాధ్యాలపై ఈ బృందం సమగ్రంగా అధ్యయనం చేస్తోందని, ఈ విధానం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు, సంస్థకు ఆర్థికంగా కూడా మేలైన ఫలితాలు సాధించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, గని మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు, గని రక్షణాధికారి శ్రీదర్, కమిటీ ప్రతినిధులు ఎస్. కె సింగ్, సుజిత్ రాయికర్ అమోల్ హట్టి, కమాంనైసు ప్రతినిధి ఆదిత్య ఎస్. బడోరియ, కోమాటస్ ప్రతినిధి కె.ఆర్ బాలభాస్కర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల నుండి వ్యవసాయదారులను కాపాడండి

### – డాక్టర్ సాప పండరి

**కుబీర్, జూన్ 12, సూర్య మేజర్ న్యూస్:**

కుబీర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జయవర్ధన్ రెడ్డికి సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి కలిసి దళారుల బారి నుండి వ్యవసాయదారులను కాపాడాలని, రైతులు క్రాప్ లోన్లు రెన్యువల్ చేసుకోవడానికి దళారులను నమ్మి మోసపోతున్నారని, మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా ఖాతాదారునికి, బ్యాంకుకు మాత్రమే లావాదేవీల సంబంధం ఉండేటట్టు చూడాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీజీబీ మేనేజర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ “రైతులు ఎవరు కూడా మధ్యవర్తలను, దళారులను ఆశ్రయించి మోసపోకూడదని, మీ వద్ద డబ్బులు లేకపోతే బ్యాంకుకు వచ్చి వడ్డీ ఎంత ఉందో తెలుసుకొని, వడ్డీ మాత్రం కడితే రెన్యువల్ తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ మాట విన్న రైతుల కళ్ళల్లో పట్టలేని సంతోషం వచ్చి,మేనేజర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుబీర్ మేనేజర్ ఏ.రాహుల్ కు వినతి పత్రం అందించి 1.దళారుల మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ఖాతాదారులకు, బ్యాంకుకు మాత్రమే లావాదేవీల సంబంధం ఉండాలని 2. అదే విధంగా గ్రామీణ ప్రజల సౌకర్యార్థం బ్యాంకుమిత్ర సర్వీస్ పాయింట్స్ ఏ ఏ గ్రామాలకు కేటాయించారో,అవి ఆ గ్రామాలలోనే, ఆ లోకేషన్లలోనే పని చేసేటట్టు చూడాలని 3. ఇన్సూరెన్స్ యొక్క ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించి,వారి స్తోమతకు తగిన విధంగా ఇన్సూరెన్స్ చేయాలని,4. ఎ.టి.ఎం యొక్క ప్రాముఖ్యతను, ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన బ్యాంకు మేనేజర్ ఏ రాహుల్ తప్పకుండా ఎట్టి పరిస్థితులలో దళారులు బ్యాంకులోకి రాకుండా చూస్తామని,”బ్యాంకుమిత్ర లోకేషన్లలోనే పనిచేసేటట్టు చూస్తామని, ఇన్సూరెన్స్ లపై అవగాహన కూడా ప్రజలకు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలికే దత్తాత్రి, సూది పీరాజి, ప్రతాప్ సింగ్,ఆడే రోహిదాస్, జాదవ్ బాలాజీ,సాంగ్వి రమేష్ మరియు పలువురు ఖాతాదారులు, గ్రామస్తులు ఉన్నారు.

